క్లుప్తంగా

ఆశీర్వచనం



నెల్లూరు(దర్గామిట్ట): జెడ్పీ మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి కుమారుడు గహన్ రెడ్డి, తేజస్విల నిశ్చితార్థ వేడుకను నెల్లూరు రూరల్ పరిధిలోని వీపీఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులతో పాటు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఆత్మకూరు, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు మేకపాటి విక్రమ్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, పలువురు ఎమ్మెల్సీలు, వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

వైభవంగా లక్ష్మీనారాయణుని కల్యాణం



పొదలకూరు : దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా చివరిరోజైన మంగళవారం రాత్రి పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్యన శాస్త్రోక్తంగా కల్యాణం జరిపారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. తొలుత రాత్రి 7 గంటలకు దేవస్థానం నిర్వాహకులు మహిళలకు మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అమ్మవారికి అలంకరించిన చీరలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం నిర్వాహకులు వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎం శ్యాంప్రసాద్, దాసరి శ్రీనివాసులు, కొమ్మి వేణుగోపాల్, సన్నికంటి మురళి, చొప్పా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషక పదార్థాల పంపిణీ



కొడవలూరు : మండలంలోని కొత్తవంగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం స్వయంగా తయారు చేసిన పోషకాహార పదార్థాలను సర్పంచ్ సింధు చేతుల మీదుగా శిబిరానికి వచ్చిన వారికి పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వీ పద్మావతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో పోషకాహార పదార్థాలను సులువుగా తయారు చేసుకోవడంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్ సుజాత, ఐ విజయ, యు వెంకటరమణమ్మ, కే కుమారి, ఎం భారతి, పీ మాధవి, ఎం పద్మ, టీ సుప్రజ, ఎస్ కామేశ్వరి పాల్గొన్నారు.

విష్ణాలయంలో ఏకాదశి పూజలు

మనుబోలు : ఏకాదశిని పురస్కరించుకుని మనుబోలులోని విష్ణాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు హనుమాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉభయకర్తలుగా శివారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు వ్యవహరించారు.

విశేషాలంకారాల్లో అమ్మవారు



మనుబోలు : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మనుబోలులో బుధవారం అమ్మవారు భద్రకాళి, రాజరాజేశ్వరీదేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. కోదండరామపురం పోలేరమ్మ గుడి వద్ద అర్చకుడు శ్రీనివాసులు అమ్మవారికి భద్రకాళి అలంకారం చేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మనుబోలులోని దసరా చావడి వద్ద అర్చకుడు సుబ్రహ్మణ్యశర్మ అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయకర్తలుగా వేలూరు భాస్కర్‌రెడ్డి, భాగవతుల సురేష్, పద్మ దంపతులు వ్యవహరించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సేవలు విస్తృతం

- నగరంలో వైద్యశిబిరాలకు విశేష స్పందన
- కార్పొరేట్ తరహాలో వైద్యసేవలు
- ఉచితంగా మందుల పంపిణీ
- 21 నుంచి 117కు వైద్యశిబిరాల పెంపు



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో చిన్నపిల్లలను పరీక్షిస్తున్న పీడియాట్రిక్ వైద్యనిపుణుడు

నెల్లూరు(బారకాసు): జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. దీంతో వైద్య సేవలను విస్తృతం చేస్తున్నారు. ఎక్కడ వైద్య శిబిరం నిర్వహించినా ప్రజలు పెద్ద ఎత్తున వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్ నిపుణులు నగరంలోని తమ ఇళ్ల సమీప ప్రాంతాలకు వచ్చి వైద్యపరీక్షలు చేస్తుండడంతో ప్రజలు వైద్య శిబిరాల వద్ద బారులు తీరుతున్నారు. ఆరోగ్య శిబిరాల వద్ద అన్ని వసతులను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. అన్ని శాఖల సమన్వయంతో సమర్థవంతంగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు వేలాది మందికి ఆరోగ్య శిబిరాల్లో వైద్య పరీక్షలు చేశారు.

నగరంలో మరిన్ని శిబిరాలు

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు అనూహ్య స్పందన లభించడంతో వైద్యశిబిరాలను మరింత విస్తృతం చేశారు. అక్టోబర్ 3న నగరంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలను ప్రారంభించారు. తొలుత నగరంలోని ప్రతి యూపీహెచ్‌సీ పరిధిలో ఒకటి చొప్పున 21 మెగా వైద్యశిబిరాలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ప్రజల నుంచి స్పందన రావడంతో ప్రతి సచివాలయం పరిధిలో ఒకటి చొప్పున 117 శిబిరాలకు మ్యాపింగ్ చేశారు. వైద్యశిబిరాలకు వస్తున్న ప్రజలు పెరుగుతుండడంతో వాటి సంఖ్యను పెంచారు. ఈ వైద్య శిబిరాలు నవంబర్ 6వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

కార్పొరేట్ తరహాలో వైద్యం

ఆరోగ్య శిబిరాలకు వస్తున్న ప్రజలకు కార్పొరేట్ తరహాలో వైద్యసేవలు అందిస్తున్నారు. ఇద్దరు స్పెషాలిటీ వైద్యులు, ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, కంటి వైద్యుడు అందుబాటులో ఉంటున్నారు. ప్రతి ఒక్కరికీ తొలుత పేర్లు రిజిస్ట్రేషన్ చేసి ఫైల్ ఇస్తున్నారు. వైద్యపరీక్షల ఫలితాలను అందులో రికార్డు చేసి వైద్యుల వద్దకు పంపిస్తున్నారు. స్పెషాలిటీ వైద్యులు పరీక్షించి అవసరమైతే మందులు రాస్తున్నారు. ప్రతి మందును ఒక కవర్‌లో పెట్టి ఎప్పుడు వేసుకోవాలో రాసి ఇస్తున్నారు. ఒక వేళ ఆస్పత్రిలో చికిత్స అవసరమైతే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులు, ప్రభుత్వాస్పత్రికి రెఫర్ చేస్తున్నారు.

ప్రజా స్పందనతో శిబిరాలు పెంపు



“ జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. దీంతో నగర పాలక సంస్థ పరిధిలో శిబిరాలను పెంచాం. తొలుత ప్రతి యూపీహెచ్‌సీ పరిధిలో ఒకటి చొప్పున 21 నిర్వహించాలనుకున్నాం. తర్వాత వాటిని 117కు పెంచాం. అయినా ప్రజలు పెద్దఎత్తున తరలి వస్తున్నారు. దీంతో ప్రతి సచివాలయం పరిధిలో ఒక శిబిరాన్ని నిర్వహించేందుకు నిర్ణయించాం. అందుకు సంబంధించి స్పెషాలిటీ వైద్యులు, సిబ్బందితో మ్యాపింగ్ చేశాం.

–వికాస్‌మర్మత్, కమిషనర్, నెల్లూరు నగర పాలక సంస్థ

రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి



రాష్ట్ర స్క్వే జట్టుతో ఎమ్మెల్సీ చంద్రశేఖరరెడ్డి

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జాతీయ స్థాయి స్క్వే క్రీడా పోటీల్లో సత్తా చాటి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. జాతీయ స్థాయి స్క్వే క్రీడా పోటీల్లో పాల్గొననున్న రాష్ట్ర జట్టుకు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల యువత ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. గోవాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటి రాష్ట్రానికి మంచి పేరు తేవడంతో పాటు జాతీయ జట్టుకు ఎంపిక కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కరోనా వారియర్ హుస్సేన్, స్క్వే అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం పాల్గొన్నారు.

చందన, సీఎమ్మార్ వీక్లీ డ్రా విజేత బీ సురేష్



గత వారం విజేతకు బైక్ తాళం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ పీ రూప్‌కుమార్‌యాదవ్

నెల్లూరు(బృందావనం): సీఎమ్మార్, చందన వీక్లీ డ్రా బహుమతి మోటార్‌బైక్‌ను గూడూరుకు చెందిన బీ సురేష్ దక్కించుకున్నాడు. నగరంలోని సీఎమ్మార్ షోరూంలో దసరా, దీపావళి సందర్భంగా నిర్వహిస్తున్న ‘వైభవాలు గిఫ్ట్’ ఆఫర్స్‌లో భాగంగా వీక్లీ డ్రాను కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పీ రూప్‌కుమార్‌యాదవ్, కొచ్చిన్ పోర్టు ట్రస్ట్ మాజీ డైరెక్టర్ పత్తి రవీంద్ర బాబు బుధవారం తీశారు. గూడూరుకు చెందిన బీ సురేష్ (కూపన్ నంబరు 61372)ను మోటార్ బైక్ విజేతగా ప్రకటించారు. అనంతరం గత వారం విజేతకు హీరో మోటార్‌బైక్ అందజేశారు. గత వారం డైలీ డ్రా విజేతలు 35 మందికి గ్రైండర్లు, మిక్సీలు, కుక్కర్లు, ఇండక్షన్ స్టౌలు, కడాయిలు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద స్వర్ణ, వస్త్ర సంస్థ అయిన సీఎంఆర్, చందనలో అత్యంత తక్కువ ధరలకు బంగారం, వస్త్రాలు విక్రయించడంతో పాటు, పండగల సందర్భంగా వినియోగదారుల ఇంట ఆనందోత్సాహాలు వెల్లివిరియాలన్న కాంక్షతో లక్కీడ్రాల ద్వారా అత్యంత విలువైన బహుమతులు అందజేయడం సంతోషకరమన్నారు. రాజీ యాడ్స్ అధినేత మోపూరు పెంచలయ్య, శైలేష్, మేనేజర్ వాసు, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా వసంతోత్సవం



దర్బారు అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి

నెల్లూరు(బృందావనం): స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో జరుగుతున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజు ఉదయం వసంతోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. సాయంత్రం దర్బారు అలంకారం నిర్వహించారు. అమ్మవారు దివ్యరూపంలో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మల్లెపూలతో విశేషంగా అలంకరించారు. వసంతోత్సవానికి ఉభయకర్తలుగా మేడా మల్లికార్జునరావు, మల్లీశ్వరి దంపతులు, కామేశ్వరరావు, విద్య కామాక్షిసాత్విక, కార్తికేయ చేతన్, దర్బారు అలంకారం ఉభయకర్తలుగా ది నెల్లూరు ఆర్య వైశ్య బులియన్ మర్చంట్స్, పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ వారు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్తల మండలి గౌరవాధ్యక్షుడు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాంవెంకట సురేష్, సోమిశెట్టి రమేష్‌బాబు, కోశాధికారి వొమ్మిన మురళీకృష్ణ, తదితరులు పర్యవేక్షించారు.

అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తాం

- డీపీఎం కామాక్షి



మహిళలతో మాట్లాడుతున్న డీపీఎం కామాక్షి

మనుబోలు : పొదుపు మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా శిక్షణ ఇస్తామని డీఆర్డీఏ డీపీఎం కామాక్షి అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో పొదుపు మహిళలకు విజన్ బిల్డింగ్‌పై శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ద్వారా సర్వే చేసి జిల్లాలోని 13 మండలాలను విజన్ బిల్డింగ్ కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. వాటిని మోడల్ మండలాలుగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. అందులో మనుబోలు మండలం కూడా ఉందన్నారు. ఐదేళ్ల తరువాత మండల సమాఖ్య ఎలా ఉండాలో లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని పనిచేస్తామన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధిస్తామన్నారు. అధికారులతో సంబంధం లేకుండా స్వయం నిర్ణయాలు తీసుకునేలా వారిని తయారు చేస్తామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే వారి కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు. నాలుగు రోజుల శిక్షణా శిబిరంలో భవిష్యత్తు కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఏపీఎం వనజాక్షి, సంఘబంధం అధ్యక్షురాలు నాగమణి, సీసీలు జయమ్మ, ధనమ్మ, దేవమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నివేశన స్థలాల మంజూరుకు వినతి

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాతో పాటు నెల్లూరు నగరంలోని వివిధ పత్రికలు, చానళ్లలో విలేకరుల, సబ్‌ఎడిటర్లుగా పనిచేస్తున్న వారికి నివేశన స్థలాలు మంజూరు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ ఐ మల్లికార్జున కలెక్టర్ ఎం హరినారాయణన్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. నివేశన స్థలాల కోసం గత కొన్నేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నామని విన్నవించారు. నెల్లూరు నగరంతో పాటు మండలాల్లో పనిచేస్తున్న వారికి స్థానికంగా నివేశన స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా కో కన్వీనర్లు ఎం శ్రీహరి, మహ్మద్‌రఫీ, షేక్ నయూంఖాన్ ఉన్నారు.

దివ్యాంగులకు రుణాలు మంజూరు చేయాలి

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆర్థికాభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు మంజూరు చేయాలని నవ్యాంధ్ర దివ్యాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్రాధ్యక్షుడు షేక్ కాలేషా కోరారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌ను బుధవారం కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టులో దరఖాస్తులు స్వీకరించారని, ఇంటర్వ్యూలకు పిలిచి అర్హత పత్రాలను పరిశీలించారని తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు వెంటనే రుణాలు మంజూరయ్యేలా చూడాలని కోరారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి సయ్యద్ యస్దానిబాషా, జబ్బార్, మాలకొండయ్య, షంషుద్దీన్ తదితరులు ఉన్నారు.

నేడు, రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 33/11 కేవీ సరస్వతీనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రామ్‌నగర్ విద్యుత్ ఫీడర్‌లో నూతన కండక్టర్ ఏర్పాటు చేస్తున్న కారణంగా గురు, శుక్రవారాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని నెల్లూరుటౌన్ ఈఈ సోమశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సబ్‌స్టేషన్ పరిధిలోని కొండాయపాళెం గేట్, రామ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి వివరాల ప్రదర్శన

నెల్లూరు(సెంట్రల్): జిల్లాలో రైతులు చేపట్టిన సాగు.. ఈ–క్రాప్‌లో నమోదు చేసిన వివరాలను గ్రామాల్లో గురువారం నుంచి ప్రదర్శించనున్నామని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఖరీఫ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 17 లక్షల ఎకరాల్లో ఈ– క్రాప్ బుకింగ్ చేపట్టామన్నారు. ఈ నెల 29 వరకు వివరాలను నమోదు చేయడంతో పాటు గ్రామసభలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఏమైనా అభ్యంతరాలుంటే తెలియజేయాలని కోరారు.

ఉపకారవేతనాల వెరిఫికేషన్ గడువు పెంపు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఉపకారవేతనాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వెరిఫికేషన్ గడువును ఈ నెల 27వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారిణి నిర్మలాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకారవేతనాలకు దరఖాస్తు చేసుకుని నోడల్ ఆఫీసర్ వద్ద బయోమెట్రిక్ వేసిన అభ్యర్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో లాగిన్ అయి వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

నెల్లూరు సిటీ: ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ వేమారెడ్డి సూచించారు. నగరంలోని కేవీఆర్ పెట్రోల్ బంకు సమీపంలో బుధవారం ఆయన వాహనాల తనిఖీలు చేపట్టారు. మైనర్లు, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్ర’ను విజయవంతం చేయాలి

- కమిషనర్ వికాస్‌మర్మత్



మాట్లాడుతున్న కమిషనర్ వికాస్‌మర్మత్

నెల్లూరు(బారకాసు): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ‘ఆడుదాం ఆంధ్ర’ పేరుతో నిర్వహిస్తున్న ఆటల పోటీలను నగరపాలక సంస్థ పరిధిలో విజయవంతం చేయాలని కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులకు సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగంలో ‘ఆడుదాం ఆంధ్ర’ క్రీడా పోటీల నిర్వహణపై సంబంధిత అధికారులతో కమిషనర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రలో భాగంగా గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, తదితర క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు జిల్లా పరిధిలో క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన మైదానాలు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయుల ఎంపిక, క్రీడా సామగ్రి పంపిణీ, క్రీడాకారులకు వసతి, భోజన, రవాణా, తదితర సౌకర్యాల కల్పనకు ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ‘ఆడుదాం ఆంధ్ర’ టోర్నమెంట్‌లో క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, టీపీఆర్వో ప్రసాద్, సెట్నెల్ సీఓ, చీఫ్ కోచ్ యతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ ఆదాల జన్మదిన వేడుకలు



కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మొయిళ్ల గౌరి



ప్రగతి చారిటీస్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

నెల్లూరు రూరల్: నెల్లూరు ఎంపీ, వైఎస్సార్‌సీపీ రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రైల్వే బోర్డు మెంబర్ స్వర్ణా వెంకయ్య ఆధ్వర్యంలో 500 మంది రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

ప్రగతి చారిటీస్‌లో..

అయ్యప్పగుడి సమీపంలోని ప్రగతి చారిటీస్‌లో 25వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి నవాబ్‌జాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచారు. అనంతరం పిల్లలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో మెట్టుకూరు ధనుంజయరెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్రాధ్యక్షుడు మాళెం సుధీర్‌కుమార్‌రెడ్డి, మేయర్ పొట్లూరి స్రవంతి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, రైల్వే బోర్డు సభ్యుడు స్వర్ణా వెంకయ్య, మన్రిపాడు జెడ్పీటీసీ మల్లు సుధాకర్ రెడ్డి, నాయకులు వైవీ రామిరెడ్డి, పాలకీర్తి రవి, మాజీ ఎంపీటీసీ ఖాదర్‌బాషా, బల్లి వెంకయ్య, కామాక్షమ్మ, శరత్, వినోద్, బెల్లంకొండ వెంకయ్య, సాల్మాన్‌బాబు, కృష్ణ, శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, మురళి, రాము, మౌలాబాషా, జిలానీ, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

100 మంది కార్మికులకు వస్త్రాల పంపిణీ

నెల్లూరు(బారకాసు): నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు, 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి వంద మంది మున్సిపల్ కార్మికులు, పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

➡ నగరంలోని నివాసంలో ఎంపీ ఆదాలను కార్పొరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్ కలసి పూలమొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నెల్లూరు(సెంట్రల్): రూరల్ పరిధిలోని 33వ డివిజన్‌లో క్లస్టర్ ఇన్‌చార్జి మేఘనాథ్‌సింగ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలగల ప్రభాకర్, అశోక్‌దాస్, రాజమ్మ, శీను తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని మినీబైపాస్ రోడ్డులోని నివాసంలో ఎంపీ ఆదాలను ఏపీఎస్పీడీసీఎల్ నెల్లూరు టౌన్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరుటౌన్ ఈఈ సోమశేఖర్‌రెడ్డి, డీఈఈలు మధుసూదన్‌రెడ్డి, కిరణ్, ఏఈలు దామోదర్, ప్రసాద్, వైఎస్సార్ విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివయ్య ఉన్నారు.

నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధాశ్రమంలో వైఎస్సార్‌సీపీ నేత పాశం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచారు. అనంతరం అన్నదానం చేశారు. ఆశ్రమానికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సామగ్రి అందజేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు ఏసునాయుడు, పాశం తిరుపతి, వెంకటేష్, గోపాల్, ఆశ్రమ నిర్వాహకుడు తమ్మినేని పాండు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అభినందన



అంగన్‌వాడీలకు ఉద్యోగోన్నతి ఉత్తర్వులను అందజేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి

నెల్లూరు (దర్గామిట్ట): ఐసీడీఎస్ ఆత్మకూరు ప్రాజెక్ట్ పరిధిలో ఆయాలుగా విధులు నిర్వహిస్తూ అంగన్‌వాడీ టీచర్లుగా ఉద్యోగోన్నతులు పొందిన ఇద్దరిని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అభినందించారు. బుధవారం నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లుగా ఉద్యోగోన్నతులు పొందిన చేజర్లకు చెందిన ఎస్ దేవి, సంగం మండలం జెండాదిబ్బకు చెందిన మల్లిక చెంచమ్మకు ఎమ్మెల్యే మేకపాటి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ప్రీస్కూల్ విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాలను పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆత్మకూరు ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



నెల్లూరు(బారకాసు): ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలో 2024 సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ రోల్, రేషనలైజేషన్, తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ వికాస్‌మర్మత్ బుధవారం సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్‌కంట్రోల్ విభాగంలో జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

జీవన ఎరువులు వినియోగించాలి



మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

విడవలూరు : రైతులు జీవన ఎరువులు వినియోగించాలని వ్యవసాయశాఖ జిల్లా సహాయ సంచాలకులు సీ మారుతీదేవి సూచించారు. ఆత్మ సౌజన్యంతో విడవలూరులో చౌకచర్ల, గాదెలదిన్నె, వావిళ్ల, దంపూరు రైతులకు శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం తరువాత నార్లు పోసుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ విభాగ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ లోకేష్ మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయాధికారి శైలజాకుమారి మాట్లాడుతూ వరిలో ఎరువులు, కలుపు యాజమాన్యాలను వివరించారు. వీఏఏలు చెంచులక్ష్మి, వెన్నెల, శరణ్‌బాబు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.